**ANDHRA PRADESH ELECTRICITY REGULATORY COMMISSION**
#11-4-660, 4th Floor, Singareni Bhavan, Red Hills, Khairatabad
Hyderabad 500 004 Phones: 23397 - 381, 399, 556, 656 Fax: 2339 7378

## <u>పత్రికా ప్రకటన</u>

పగటిపూట వెలుగుతున్న వీధి దీపాల కారణంగా విద్యుత్ వృథా అవుతోందని ఇటీవల ఓ తెలుగు దినపత్రిక కథనాన్ని ప్రచురించిన విషయం మండలి దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రజలకు సరైన సమాచారాన్ని తెలియజేయడం సముచితం అని మండలి భావించింది. 2021 అక్టోబర్‌లో గౌరవనీయ మండలి చైర్మన్ గారు తన స్వస్థలానికి వెళ్ళినప్పుడు పగటిపూట కొన్ని చోట్ల వీధి దీపాలు వెలుగుతున్నట్లు గమనించారు. మండలి వెంటనే విద్యుత్ పంపిణీ సంస్థల ద్వారా దిద్దుబాటు చర్యలు తీసుకునే ప్రక్రియను ప్రారంభించింది. పగటిపూట వీధి దీపాలు వెలగకుండా తగిన చర్యలు తీసుకోవాలంటూ మూడు విద్యుత్ పంపిణీ సంస్థలకు 01-11-2021 తేదీన మండలి లేఖ రాసింది. వీధి దీపాలను నిర్వహించాల్సిన స్థానిక సంస్థలు వాటిని పగటిపూట వెలగకుండా ఉండేందుకు తగిన ఏర్పాట్లు చేసుకొని ఉండాల్సిందని విద్యుత్ పంపిణీ సంస్థలు మండలికి తెలియజేశాయి. అయితే, మండలి ఆదేశాల మేరకు, విద్యుత్ పంపిణీ సంస్థలు ఫేజ్ వైర్లను ఏర్పాటు చేయడం మరియు దెబ్బతిన్న ఏబి కేబుల్‌లను మార్చడం వంటి దిద్దుబాటు చర్యల ప్రక్రియను చేపట్టాయి. మండలి ఆదేశాల మేరకు విద్యుత్ పంపిణీ సంస్థలు దిద్దుబాటు చర్యలు పూర్తయ్యే తేదీలను మండలికి సమర్పించాయి. ఈ విధంగా మండలి జోక్యంతో, దిద్దుబాటు పనులు పురోగతిలో ఉన్నాయి. మూడు విద్యుత్ సంస్థలలో పైన పేర్కొన్న పనులు మరో మూడు లేదా నాలుగు నెలల్లో పూర్తవుతాయని మండలి ఆశిస్తుంది.

తేదీ: 18-02-2022

మండలి కార్యదర్శి (ఇన్ చార్జ్)